

వివరాలు మెయిన్‌లో

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎఐఎస్ఎఫ్**

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 23 జనవరి , 2026 | పేజీలు : 06

# నిత్యం రద్దీ.. నియంత్రణేది?

## నకిరేకల్ పట్టణలో ఇందిరాగాంధీ ప్రధాన కూడలిలో నిత్యం రద్దీతో అస్తవ్యస్తం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణ హృదయ భాగంలోని ఇందిరాగాంధీ ప్రధాన కూడలి నిత్యం ట్రాఫిక్ రద్దీతో అస్తవ్యస్తంగా మారింది. వందలాది ఆర్టిసి బస్సులు, వేల సంఖ్యలో ఆటోలు,ప్రైవేట్ వాహనాల రాకపోకలతో ఈ ప్రాంతం ఎప్పుడూ కోలాహలంగా కనిపిస్తోంది. రోజుకు వేల మందికిపైగా ఈ మార్గం గుండా ప్రయాణిస్తుండగా,పండుగలు,సెలవు దినాల్లో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పుతోంది.ఈ కూడలికి ఆనుకొని పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రణపై తగిన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.తలాపున గంగ ప్రవహిస్తున్నా తాగడానికి చుక్క నీరు దొరకనట్లుగా, కళ్లెదుటే పోలీస్ యంత్రాంగం ఉన్నా సామాన్యులకు మాత్రం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు చలానాలు విధించడానికే పరిమితమై, రద్దీ సమయాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంలో విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్డుపైనే అస్తవ్యస్తంగా వాహనాలు నిలపడం,దుకాణదారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి సామగ్రిని రోడ్డుపైకి పెట్టడం, తోపుడుబండ్ల దండుతో రహదారి మరింత కుంచించుకుపోతోంది.దీనికి తోడు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా నో ఎంట్రీలో ప్రవేశించడం, అడ్డగోలుగా యూటర్న్‌లు తీసుకోవడం ప్రమాదాలకు దారి తీస్తోంది. పట్టణానికి వెలుపల బస్టాండ్ ఉన్నప్పటికీ, ప్రయాణికులు కూడలిలోనే బస్సుల కోసం వేచి ఉండటంతో ట్రాఫిక్ మరింత పెరుగుతోందని చెబుతున్నారు.




ప్రత్యేకంగా ఆదివారం రోజుల్లో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. కనపర్తి రోడ్డు నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కూరగాయలు, పండ్లు, ఇతర వ్యాపారాలు రోడ్లపైనే సాగుతుండటంతో సాయంత్రం సమయానికి కాలు పెట్టే సందు లేకుండా మారుతోంది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. తిప్పర్తి రోడ్డులో మటన్ వ్యాపారులతో రహదారి కిక్కిరిసిపోతుండగా,మూసి రోడ్ ప్రాంతం నిత్యం రద్దీతోనే కొనసాగుతోంది. ఆదివారం వచ్చిందంటే చికెన్ చాపల వ్యాపారులతో రోడ్డంతా ఆక్రమితమవుతున్న పరిస్థితి నెలకొంది.ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణవాసులు కోరుతున్నారు. కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా,రద్దీ ప్రాంతాల్లో నిరంతరం ట్రాఫిక్ పోలీసులను నియమించడం, అక్రమ పార్కింగ్, ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు. నకిరేకల్ పట్టణంగా అభివృద్ధి చెందుతున్న నకిరేకల్‌లో ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అవసరమని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.




## గీత పనివారల సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మునుగోడు :** జిల్లా గీత పనివారల సంఘం 2026 నూతన క్యాలెండర్‌ను గురువారం సిపిఐ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సురిగి చలపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో గీతా సొసైటీలకు ,టిఎఫ్‌టిలకు తాటి, ఈత వనాలు పెంచుకోవడానికి 560 జీవో ప్రకారం 10 ఎకరాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూస్వాములు తాటి ఈత చెట్లను నరికి వేస్తూ గీతా వృతిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాలలో కఠినమైన చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుజ రామచంద్రం, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.లాలు, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, గోపగోని ఉదయ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్యార్థులు అన్ని రంగాల్లో బాగా చదువుకొని భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ కులాల గర్ల్స్ హాస్టల్,పాత గర్ల్స్ డి హాస్టల్ నుజిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.



వసతి,భోజనం,తాగునీరు,పరిశుభ్రత,విద్యా వసతులు తదితర అంశాలపై పిల్లలను అడిగి తెలుకొన్నారు.భోజనశాల,వంటగది,సామగ్రి నిల్వ గదులు,హాస్టల్ గదులు,పరిశీలించి పరిశుభ్రత పై అధికారులకు సూచనలు చేశారు.విద్యార్థులకు సమయానికి పోషకాహారమైన భోజనం అందేలా చూడాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు నిర్భయంగా చదువుకునే వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సంక్షేమ శాఖ అధికారి శశికళ,ఏఎస్ డబ్ల్యు ఓ వెంకటేశం హాస్టల్ వార్డెన్ సుమలత,కరుణశ్రీ వెంట ఉన్నారు.

## అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సూర్యాపేట పట్టణ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. జిల్లా ఎస్‌పి కె నరసింహ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. దీనికి ముందు ఎంవిఎం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రమాద మరణాల నివారణే అందరి లక్ష్యమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అంబాసిడర్స్‌గా విద్యార్థులు ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, చుట్టు పక్కల వారికి రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించాలన్నారు. పోలీసు సేవల్లో వేగం పెంచడం జరిగిందని, పారదర్శకత పెంచడానికి ఇంటి వద్దకే పోలీస్, ఎఫ్ఐఆర్ ఎట్ డోర్ స్టెప్ అనే సరికొత్త కార్యక్రమం తీసుకరావడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. 150 మంది పౌరులకు ఆయన ఉచితంగా హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్న కుమార్, పట్టణ, రూరల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటయ్య, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్‌టిసి డిఎం సునీత, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఆదిత్య, ఎస్‌ఐలు సాయిరాం, బాలు నాయక్, ఏడుకొండలు, రవితేజ, మహేందర్, శ్రీకాంత్, మహేష్, హీరో హోండా షోరూం నిర్వాహకుడు కమలాకర్ పాల్గొన్నారు.





## క్రిస్టియన్ పాస్టర్స్ అధ్యక్షుడిగా సామేల్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల క్రిస్టియన్ పాస్టర్స్ సంఘం అధ్యక్షుడిగా ఏకుల సామేల్‌ను గురువారం మండల కేంద్రంలో జరిగిన పాస్టర్ల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కోనేరు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా దయాపతి, ఉపాధ్యక్షులుగా శ్యాలెంరాజ్, జాయింట్ సెక్రటరీగా అబ్రహాం, కోశాధికారిగా హవిల్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా దేవకుమార్, ఎలిషా, ప్రచార కార్యదర్శులుగా వంశీరాజు, విక్టర్ పాల్, ఆడిటర్లుగా డానియల్ రాజ్, శ్యాంసన్, ఫిలిప్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా సామేలు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన పాస్టర్లందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడల్లోనూ రాణించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తహసీల్దార్ పారునంది శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని శాస్త్ర హైస్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ హబ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మంచి ఉన్నత పదవులను పొంది దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. క్రీడలు మానసిక, శారీరకంగా దృఢంగా ఉండేందుకు విద్యతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో శాస్త్ర హైస్కూల్ ఛైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సింధురెడ్డి, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చని బీబీనగర్ ఎస్సై రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిఏటా జనవరి మహాసంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. కారు, లారీ, బస్సు నడిపేవారు సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యాదాద్రి టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** జనవరి 23న జరిగే నేతాజీ జయంతి సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ(స్వాతంత్ర పోరాటంలో నేతాజీ పాత్ర), చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు దొంతరబోయిన మురళీకృష్ణ, యాస మహేందర్ రెడ్డి, సభ్యులు బూడిద శేఖర్, సూరారం శ్రీకాంత్, యాస సుభాష్ రెడ్డి, గడ్డం సతీష్ గౌడ్, కందడి మధు, సూర్య, దీగోజు భరత్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యూరియా సరఫరాలో ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ యాప్ బుకింగ్ విధానాన్ని ఎత్తివేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. గురువారం ఆయన హైద్రాబాద్‌లో వ్యవసాయ శాఖ కమీషనర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సంచాలకులు బి.గోపిని కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా యూరియా సరఫరాలో ప్రవేశపెట్టిన యాప్ బుకింగ్ విధానం వల్ల సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆన్‌లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తివేయాలని అన్నారు. టెక్నాలజీపై అవగాహన లేని రైతులు యాప్‌లో బుక్ చేసుకోవడం సాధ్యం కాక, కొంతమంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేక బుకింగ్ చేసుకునే అవకాశం లేకుండా పోతుందని, స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు యూరియా బుక్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా దూరంలో ఉన్న గ్రామాల్లో యూరియా వచ్చిందని అక్కడికి వెళ్లి తీసుకోమని చెప్తున్నారని, ఒక్క బస్తా యూరియా కోసం అనేక తంటాలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అ ధికారులు స్పందించి ఎరువుల పంపిణిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుంది



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం లభిస్తుందని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఛైర్మన్ కెకె.జయరాజన్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని బుధవారం పాఠశాలలో ఆయన క్రీడా సంబురాలను ప్రారంభించి మాట్లాడారు. మార్కులు, ర్యాంకులంటూ నిత్యం పుస్తకాలతో కుస్తీలు పట్టే విద్యార్థులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు దోహదపడుతాయని అన్నారు. పాఠశాల డైరెక్టర్ జిన్నీ జయరాజన్ మాట్లాడుతూ క్రీడా సంబురాల్లో కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ , చెస్, టెన్నిస్, క్రికెట్, రన్నింగ్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుజయ్‌కుమార్, ఐఐటీ ఇన్‌చార్జి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాధిక, పీఈటీలు శివశంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** క్రీడలతో యువకులలో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సంస్థాన్ నారాయణపురం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ రవీణ, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు, పబ్బు మాదవులు, వీరమళ్ళ బాలరాజు, బచ్చనగోని గాలయ్య, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి పాల్గొన్నారు.



## మద్యం షాపులను బంద్ చేయాలి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలకు విరుద్ధంగా సమయానికంటే మద్యం దుకాణాలు తెరిచి ఉండడంతో ఆగ్రహించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి వైన్స్‌లను బంద్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్నం ఒకటి గంటలకు మాత్రమే తెరవాలని సాయంత్రం ఆరు గంటల తరవాతే పర్మిట్ రూములను ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, నరసింహ, శంకర్, రాజు, నవీన్, శివకుమార్, సాదిక్ ఖురేషి, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మహాసభలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఈనెల 25న హైద్రాబాద్‌లో జరిగే ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకుబ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొనాయిగూడెం గ్రామంలో పుట్ట లక్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఐద్వా జాతీయ మహాసభలు ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరుగుతున్నాయని దేశ నలుమూలల నుడి ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి బైక్సమ్, సకినాల సైదిరెడ్డి, వెంకటరమణ, పెద్ద బాష, చామకూరి సైదులు, కొండేపూరి సైదులు, రోశమ్మ పాల్గొన్నారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండల కేంద్రానికి చెందిన శ్యామల సాలమ్మ (70) గుండెపోటుతో మృతి చెందగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, 9వ వార్డ్ మెంబర్ తవిటి శైలజ రాజు, 6వ వార్డు మెంబర్ లోడి సోములు పాల్గొన్నారు.



## నేడు హుజూర్‌నగర్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నేడు సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లిలో వేంచేసిన ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నర్సింహస్వామి దేవాలయానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సుదాదేవ్ వర్మ దంపతులు రానున్నారు. మహిమగల నర్సింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటి పరిధిలో మగ్దుమ్ నగర్‌లో రూ.150 కోట్ల వ్యయంతో మంజూరైన ప్రభుత్వ వ్యవసాయ కళాశాల, రూ. 50 కోట్లతో కోదాడకు మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయ శిలాఫలకాలు ఆవిష్కరణలు చేయనున్నారు. మట్టపల్లి లక్ష్మి నర్సింహస్వామి పుణ్యక్షేత్రంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శిలఫలకాలకు శంకుస్థాపనలు చేసి గవర్నర్ ప్రసంగిస్తారు.

## తెలంగాణ రాష్ట్ర సాధకులకు శుభవార్త రాబోతుందా?

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన సాధకులకు శుభవార్త రాబోతుందా అనే సందేహాలు కలుగుతున్నాయని టియు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉద్యమకారుల అంశంపై దృష్టి సారించబోతుందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఉద్యమకారులు ఉద్యమకారుల అంశాన్ని ఎప్పటికప్పుడు పదిలంగా ఉంచాలన్నారు. ఉద్యమకారులను గుర్తించినట్లయితే ప్రభుత్వం మరో పదేళ్లు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లే కుంటే ఉద్యమకారుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## చేనేత కార్మికుల రిలే దీక్షకు సిపిఐ మద్దతు




**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ అన్ని బ్యాంకులు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వీరికి మద్దతుగా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు బడుగు సత్యనారాయణ, యాదగిరి, వెంకటేశం, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, పట్టణ సిపిఐ కార్యదర్శి సాల్వాది రవీందర్, మచ్చ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## ఎంవిఐ కార్యాలయం త్వరలో గుడిబండకు మార్పు



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** కోదాడ పట్టణ పరిధిలోని తమ్మరలో నెలకొన్న మోటార్ వాహనాల తనిఖీ కార్యాలయం త్వరలో కోదాడ మండలం గుడిబండ గ్రామ శివారుకు మారనున్నది. గుడిబండలో ఈ కార్యాలయానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఆర్డీవో సూర్యనారాయణ రవాణశాఖ కేటాయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు రవాణ శాఖ జిల్లా ఇన్‌ఛార్జి జయప్రకాశ్‌రెడ్డి నూతనంగా కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కేటాయించిన స్థల వివరాలను కోదాడ మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఎస్‌కె జిలానీ ఉన్నతాధికారికి తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఈ స్థలం అనుకూలంగా ఉందని స్పష్టం చేశారు. వీరి వెంట అధికారులు రాజమోహమ్మద్, కె.శ్రీనివాసులు, సంపత్‌గౌడ్, జిఆర్ చరణ్ పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ కమిషనర్ల బదిలీల్లో భాగంగా ఆలేరు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు బదిలీపై హుజూర్‌నగర్‌కు రావడం జరిగిందన్నారు. హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన శ్రీనివాసరెడ్డి బదిలీపై ఆలేరు మున్సిపల్ కమిషనర్‌గా వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# క్రీడల్లో రాణించాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని నకిరెకల్ సిఐ వెంకటేష్ అన్నారు. గురువారం నకిరెకల్‌లోని శాస్త్ర స్కూల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడా పోటీలలో విద్యార్థులు దేహదారుఢ్యం, చురుకుదనం తదితర నైపుణ్యాలను అలవర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్ ,డైరెక్టర్ సరితారెడ్డి, ఏ వో నాగేశ్వర రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా ఉంటా



**ప్రజాపక్షం/బీబీనగర్ :** అప్పుడే పుట్టిన ఆడబిడ్డలకు అండగా నేనుంటానని గ్రామ సర్పంచ్ నవ్య శృతి అరవింద్ అన్నారు. గురువారం మండలంలోని రహీంఖాన్‌గూడా గ్రామంలో అప్పుడే పుట్టిన ఆడబిడ్డకు తన సొంత నిధులతో రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా సర్పంచిగా నా పదవీకాలం ముగిసే వరకు మా గ్రామంలో పుట్టిన ఆడబిడ్డలకు అండగా నేనుంటానని ఆడబిడ్డల తల్లిదండ్రులు ఎవరు ఆధైర్య పడవద్దని వారికి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్, ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలోని కాటేపల్లిలో ఇటీవల అనారోగ్యంతో పచ్చిమట్ల లక్ష్మమ్మ, పడకంటి నరసింహా చారి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, కాటేపల్లి వార్డు సభ్యులు గందమల్ల మధు, నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ని గెలిపించాలి

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో అస్తవ్యస్తంగా ఉన్న కోదాడ పట్టణాన్ని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వందల కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి బాట పట్టించామని అన్నారు. పట్టణంలోని అన్ని కాలనీల్లో సిసిరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌళిక సదుపాయల అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కోదాడ పట్టణంలో తట్టెడు మట్టి కూడా పోయలేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. అభివృద్ధి పనులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టి అభ్యర్థులకు అండగా నిలిచి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె నయీం, పయిడిమర్రి సత్యబాబు, సాధిక్, ఉపేందర్‌గౌడ్, నాగుల్‌మీరా, వీరయ్య పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి



**ప్రజాపక్షం/చండూరు:** బాల్య వివాహాల నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిస్తూ అశ్రీత స్వచ్ఛంద సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని కొండాపురం, పుల్లెంల ,బంగారిగడ్డ గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి ప్రచార రథం పోస్టర్‌ను పుల్లెంల ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య ,కొండాపురం ఉప సర్పంచ్ గడ్డం యాదయ్య , బంగారిగడ్డ ఉప సర్పంచ్ మహ్మద్ మహబూబ్ లు జెండాఊపి ప్రచారరథంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, శివర్ల లింగస్వామి, ఎండి కరీం , అగన్వాడీ టీచర్లు రమణ, సుంకరి పార్వతమ్మ, భాగమ్మ, నాగమణి, ధనలక్ష్మి , అశ్విత , ఎన్టీవో ధనమ్మ, డిసిపియు సిబ్బంది రేవతి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌కు సన్మానం



**ప్రజాపక్షం/చివ్వెంల :** సామాన్య కుటుంబంలో పుట్టి, రాత్రింబవళ్లు చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని నవ్య బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు అన్నారు. గురువారం మండలంలోని గుంజలూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికైన సందర్భంగా నవ్యను సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బచ్చు వెంకటేశ్వర్లు, లక్ష్మి కుమార్తె నవ్య తమ తల్లిదండ్రులు కలలు కన్న దానిని నేరవేర్చేందుకు కష్టపడి చదవడంతోపాటు ఉద్యోగం సాధించడం గ్రామ యువతకు ఆదర్శమన్నారు. వార్డు మెంబర్స్ కొనకంచి మల్లయ్య, పెదపోలు చందన, వీరయ్య గౌడ్, గ్రామ యువతి యువకులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్లే గ్రామాలు అభివృద్ధి చెందలేదు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే గ్రామాలు అభివృద్ధి చెందలేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండలంలోని వెల్పుచెర్ల గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మాణం జరిగిన నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.1.50లక్షలతో మంజూరైన బిటి రోడ్డు శంఖుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నో ఏండ్ల నుండి గ్రామానికి రోడ్డు నిర్మాణం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం త్వరగా జరిగేలా అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ప్రజలందరితో కలిసి ప్రజా సమస్యలపైనే దృష్టిసారించి పరిష్కరించాలన్నారు. గ్రామ పంచాయితీ భవనంకు ప్రహరిగోడ నిర్మాణం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఎస్‌సి కమిటిలను, పాఠశాల ప్రహరి, అంగన్‌వాడీ భవనాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో, గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు వెంకటమ్మ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# షాదీ ఖానా రోడ్ పనులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలోని ముస్లిం షాదీ ఖానాకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్ పనులు జిల్లా గ్రంధాలయం చైర్మన్ ఆవేస్ చిస్తీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణ అభివృద్ధి ప్రదాత భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో పట్టణ అభివృది కి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాదికన చైర్మన్ అజాస్ షైక్ మీరా, ఎండీ షరీఫ్, మజర్ ఇబ్రహీం, బురహన్ సమీర్ పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న క్రీడా ప్రాంగణం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా ఆలేరు అసెంబ్లీ స్థాయి కబడ్డీ పోటీలు ఆత్మకూర్ ఎం హైస్కుల్ ఆవరణలో నేతాజీ యువజన మండలి సహకారంతో నిర్వహించే పోటీలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు క్రీడల కన్వీనర్ గజరాజు కాశినాథ్, కో కన్వీనర్ బండారు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, సభ్యులు యాస వెంకట్ రెడ్డి, పోలేపాక ఉప్పలయ్య, గుండెగాని కిరణ్ యాస సుభాష్, కందడి మధు పాల్గొన్నారు.

# పిఎం సంసాద్ క్రీడా మహోత్సవం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంసాద్ క్రీడ మహోత్సవాన్ని గురువారం మండలంలోని గూడూరు గ్రామంలో గల బిర్ర ఓపెన్ మైండ్ స్కూల్ పెరేడ్ గ్రౌండ్లో క్రికెట్ పోటీలను సంసాద్ కన్వీనర్ గూడూరు నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రధానమంత్రి క్రికెట్, కబడ్డీ, క్యారం పలు క్రీడా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, పాశం భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి క్రాసుల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/రామన్నపేట :** హైదరాబాద్‌లో ఈ నెల 25న జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభల సందర్భంగా జరిగే గొప్ప బహిరంగ సభకు మహిళలందరూ గ్రామ గ్రామాన కదలి రావాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల అండాలు పిలుపునిచ్చారు. మునిపంపుల గ్రామంలో ఐద్వా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహాసభల జయప్రదం కోరుతూ ప్రచారంలో భాగంగా రంగురంగుల బెలూన్స్ ఎగరేసిన అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే బలమైన మహిళా హక్కుల సారథి 5వ జాతీయ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శాఖ కార్యదర్శి జోగుల ధనలక్ష్మి, ఐద్వా గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు యాదాసు శారద, తాళ్లపల్లి హేమలత, గ్రామ నాయకులు నోముల మంగమ్మ, మౌనిక, బొడ్డుపల్లి సంధ్య, ఆకుల ముత్తమ్మ, జంపాల పద్మమ్మ, పులిపలుపుల జయమ్మ పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ వాడి ప్రాణాలు కాపాడుకోవాలని మోటకొండూర్ ఎస్సై డి.అశోక్ తెలిపారు. ఆయన మండల కేంద్రంలో ప్రజలకు హెల్మెంట్ దరించడం వల్ల లాభ నష్టాలు, సైబర్ నేరాలు, ఆన్ లైన్ బెట్టింగ్‌లు, చైన్ స్నాచింగ్‌ల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనంతుల ఎల్లారెడ్డి, బాల్ద లింగం, అనంతుల నర్సిరెడ్డి, పులగం అంజిరెడ్డి, బాల్ద రామకృష్ణ, వంగపల్లి మహేందర్, భూమండ్ల ఇస్తారి, శ్రీశైలం, నాగచందర్, పోలీస్ సిబ్బంది, సంతోష్ రెడ్డి, వెంకటేష్, యాదగిరి, భరత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి**

**ప్రజాపక్షం/మునగాల:** ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని,ఇందులో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సబ్సీడీపై వ్యవసాయ పరికరాలను అందజేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నుంచి మంజూరైన వ్యవసాయ పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లోని రైతులకు 1కోటి 10 లక్షల రూపాయల వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, డైరెక్టర్ కాసర్ల కోటేశ్వర రావు, కోదాడ ఎడిఎ ప్రశాంతి, మునగాల, అనంతగిరి, మోతె, కోదాడ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతో సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/మోతె :** చట్టాలపై అవగాహనతో సమస్యలు పరిష్కారం చేసుకోవాలని గ్రామ సర్పంచ్‌లు కోడి లింగయ్య, సంద్ర ప్రసాద్‌లు అన్నారు. గురువారం మండలంలోని రావిపహాడ్, అప్పన్నగూడెం గ్రామాలలో జరిగిన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గ్రామాలలో నిత్యం అనేక సమస్యలతో ఘర్షణ వాతావరణంలో ఇబ్బందులు పడుతున్నారని రాజీ మార్గంతో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారు ప్రభాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శులు తిరుపతి, సామ సంపత్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రమాదాల నివారణకు వాహనదారులు అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని దేవరకొండ డిఎస్పి ఎంవి. శ్రీనివాస రావు అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరైవ్ ఆలివ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 100 ఆటోలతో పాటు డ్రైవర్లు హాజరైన ఈకార్యక్రమంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రాష్ డ్రైవింగ్ చేయొద్దని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హైల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని అన్నారు.



## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే మందుల సామేల్**



**ప్రజాపక్షం/నూతనకల్ :** గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండలంలోని బక్కహేమ్లా తండ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయితీ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, సర్పంచులు గుగులోతు శంకర్ నాయక్, జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్, అనంతుల శ్రీనివాస్ గౌడ్, పాండవుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదోడికి భరోసా



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆపద సమయంలో ఖరీదైన వైద్యం భారమై దిక్కుతోచని స్థితిలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయ మందిరంలో నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 212 మంది లబ్ధిదారులకు 90లక్షల 87వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నకిరేకల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకు 18కోట్ల 24లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. త్వరలో నకిరేకల్‌లో 100 పడకల ఆసుపత్రిని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, నకిరెకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, నకిరెకల్ ,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్లు గుత్తా మంజులమాధవ్ రెడ్డి, నర్రా వినోద్ మోహన్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పట్టణాభివృద్ధికి చేసింది శూన్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటీ ఏండ్ల తరబడి పాలించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పట్టణ అభివృద్ధికి చేసింది శూన్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. 48 వార్డుల్లో దీర్ఘకాలికంగా తిష్టవేసిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవినీతి, బంధుప్రీతి, అధికార దాహమే తప్పా ప్రజాప్రయోజనాలు పట్టవన్నారు. అవినీతి అంతమే బీజేపీ పంతమన్నారు. అంతర్గత నిర్మాణ పనులు ఏండ్ల తరబడి నత్తకు నడకలు నేర్పిన విధంగా కొనసాగుతూ ఉండడంతో ప్రజల బాధలు వర్ణనాతీతమన్నారు. ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణ సముదాయాలను అద్దెలకు ఇవ్వకపోవడంతో కోటి రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని అన్నారు. జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరించని నాయకులను పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంటు సైదులు, రేపాల పురుషోత్తంరెడ్డి, చిలుకూరి రమాదేవిశ్యామ్, సత్యప్రసాద్, బంటు గిరి, వెంకటరమణ, రాయపూడి ఆశాలత, రాజిరెడ్డి, అజయ్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి

**ప్రజాపక్షం/హాలియా:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి వాటిల్లో నైపుణ్యం పెంచుకొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని హాలియా ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల వార్షిక క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని చెప్పారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని రాణించిన పవన్ కుమార్, భాను ప్రకాష్ లను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, వైస్ ప్రిన్సిపాల్ యండి.కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వాసికి ఇంజనీర్ బిల్డర్ అవార్డు

**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్ ఇండియా హైదరాబాద్ సెంటర్,అల్ట్రాటెక్ సిమెంట్ వారి ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ లో డిస్ట్రిక్ట్ బెస్ట్ కన్స్ట్రక్షన్ ఇంజనీర్ బిల్డర్ అవార్డు ప్రముఖ ఇంజనీర్ షేక్ జునైద్ హష్మీ, ప్రవీణ్ సువ ర్ణ బిల్డర్స్ నాంపల్లి మనోహర్ ని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఆర్ ఎస్ కన్వెన్షన్ హాల్ జూబ్లీ జూబ్లీహిల్స్ హైదరాబాద్ లో ఇంజనీర్ బిల్డర్స్ కి అవార్డు అందజేయడం జరిగింది.






## సిఎం రేవంత్ తీరు, భాష మారలేదు

**ప్రజాపక్షం/నల్గొండ టౌన్;** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు, భాష మారలేదని నకిరేకల్ మాజీ ఎంఎల్‌ఏ చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. గురువారం నల్గొండ పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సిఎం అయిన నాటి నుండి సామాన్య ప్రజలే కాదు ఆ పార్టీ నాయకులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మొదట కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలు రేవంత్ రెడ్డి తీరుతో విసుగు చెందిపోయారన్నారు. ప్రజాక్షేత్రంలో అరాచక కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు కేటిఆర్, హరీష్‌రావులు చుక్కలు చూపిస్తున్నారని, కక్ష్య సాధింపు చర్యలలో భాగంగానే హరీష్‌రావుకు రాత్రికి రాత్రే నోటీసులు ఇచ్చారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టు ధర్మకర్తగా సత్యనారాయణ



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** తెలంగాణ శ్రీశైలం గా నల్గొండ జిల్లాలో విరాజిల్లుతున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం కు ఏర్పాటు చేసిన పాలక నూతన ఉత్సవ కమిటీ లో ధర్మకర్తగా నార్కట్ పల్లి పట్టణానికి చెందిన ప్రజ్ఞాపూరం సత్యనారాయణకు చోటు దక్కింది. ఈ సందర్భంగా చెర్వుగట్టు ఆలయ ధర్మకర్తగా అవకాశం దక్కించుకున్న సత్యనారాయణ మాట్లాడుతూ నా జీవితంలో శ్రీ పార్వతిజడల రామలింగేశ్వర స్వామి కి సేవ చేసుకునే అదృష్టం కల్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చెర్వుగట్టు దేవస్థానం యొక్క అభివృద్ధి కి తన వంతు కృషి ఎల్లవేళల అందిస్తానని, అదేవిధంగా గుట్ట పై భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఆలయ సిబ్బంది, నూతన పాలకవర్గంతో సమన్వయంగా పనుచేసుకుంటూ 23 నుండి ప్రారంభమయ్యే స్వామి వారి వార్షిక బ్రాహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు సహకరిస్తానని తెలిపారు.

## చెర్వుగట్టులో కల్యాణం, అగ్నిగుండాల ఘాట్లు పరిశీలిన



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నేటి నుండి ప్రారంభోత్సవం కానున్న చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు సంబంధించి ఏర్పాట్లను ఆర్డీవో అశోక్ రెడ్డి, డి.ఎస్.పి శివరాంరెడ్డి లు పరిశీలించినారు. లక్షలాది మంది తరలివచ్చే భక్తులకు ఎటువంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాల్సిందిగా ఎండోమెంట్ శాఖ వారిని తెలుపుతూ అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. స్వామివారి కళ్యాణం అగ్నిగుండాలు ప్రధాన ఘాట్లు, క్యూ లైన్‌లు, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ నరసింహ, తహసిల్దార్ ఎన్ వెంకటేశ్వర్ రావ్ , సీఐ కె. నాగరాజు,ఎస్సై నార్కెట్ పల్లి పి. విష్ణుమూర్తి,కిరణ్ ఏఈ ఎండోమెంట్ డిపార్ట్మెంట్, చెరువుగట్టు, కె.అరుణ్ ఏ ఈ ఈ కె.వి. తరుణ్ ఆర్ఐ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటే చర్యలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మన ఇసుక మన వాహనం పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు, గృహ వినియోగదారుల అవసరాలకు సరఫరా చేస్తున్న ఇసుక వాహనాలను అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ బి శ్రీకాంత్ హెచ్చరించారు. మన ఇసుక మన వాహనం రవాణాకు పేరబోయినగూడెం నుండి నాగారం మీదుగా అనుమతించారని తెలిపారు. కొన్ని గ్రామాల ప్రజలు, ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు ట్రాక్టర్లను అడ్డుకుంటున్నారని అలా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## ఆర్థోపెడిక్ బాధితునికి ఎల్ఓసి అందజేత

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన నాగారం ప్రశాంత్ (ఆర్థోపెడిక్ సమస్య) భుజం నొప్పి కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధపడుతుండడంతో ఇబ్రహీంపూర్ సర్పంచ్ మన్నెపు రజిత తిరుపతి రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ప్రభుత్వం తరపున రూ.2 లక్షల ఎల్ఓసిని బాధితునికి అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నెపు రజితతిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మెందు రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగారం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. అడిగిన వెంటనే స్పందించి బాధితునికి అండగా నిలబడి ఎల్ఓసి ప్రకటించిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ ఫార్మా ప్లస్ క్లినిక్‌లో వైద్య పరీక్షలపై 50శాతం రాయితీ

**ప్రజాపక్షం/డిండి;** డిండి పట్టణంలోని ఆర్టీసి కాంప్లెక్స్‌లో ప్రతి శుక్రవారం ఆర్థోపెడిక్ డాక్టర్ వెంకటేష్ బృంగి ఎముకలు, కీల్లు, మోకాళ్లు, శస్త్ర చికిత్స నిపుణులు పర్యవేక్షణలో ప్రతి శుక్రవారం మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు అరిగిన కీళ్లు, ఎముకలకు మెడ నరాల నొప్పులకు దీర్ఘకాలిక కండరాల నొప్పులు ఎముకల నొప్పులు, మడిమల నొప్పులు, మడికట్టు చీల మండల నొప్పులకు కీళ్ల వాతం, కీళ్ల మార్పిడి నొప్పులకు కాళ్లు చేతులు బెనకడం వంటి సమస్యలకు చూడబడును. ప్రజలకు రోగులకు నూతన సంవత్సరం సక్రాంతి పండుగ సందర్భంగా 50 శాతం రాయితీపై పరీక్షలు చేయడం జరుగుతుందని డాక్టర్ ఫార్మాప్లస్ క్లినిక్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు ప్రతి శుక్రవారం ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## బాల్య వివాహాలతో భవిష్యత్తు నాశనం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార రథం పోస్టర్లను సర్పంచ్ వీరమళ్ళ శిరీష, రాపోలు యాదగిరి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ఇంకా బాల్య వివాహాలు జరగడం విచారకరమని,వాటిని అడ్డుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య,యశోద పాల్గొన్నారు.

## స్తంభాలకు లైట్లు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లో ఆవాసాల మధ్య ఉన్న పిచ్చి మొక్కలను, సీసీ రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను డోజర్ల ద్వారా గురువారం సర్పంచ్ లపంగి నరసింహా తొలగించారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిధుల నుండి మంజూరు అయినా వీధి లైట్లను గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామాలైన తానేదార్ పల్లి, చర్ల గూడెం వీధుల వెంట తిరుగుతూ వీధిలైట్లు లేని కరెంటు స్తంభాలకు లైట్లు బిగించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొగాకు సైదులు,పగిళ్లా శంకర్, ఎస్సి సెల్ జిల్లాఅధ్యక్షులు సిరిపంగి శ్రీను పాలుగోనారు.

# నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** వాహనదారులు రోడ్డుపై నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం వల్లే అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహా ఉద్యమంలో చేపట్టిన అరైవ్, అలైవ్ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి కె.నర్సింహా మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు అంబాసిడర్స్‌గా ఉండాలని, తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి శ్రేయస్సుకై రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం జనవరి మాసంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల, బాలికలు, యువతులు, మహిళలు ఎటువంటి ఇబ్బందికర సమయంలో 100 డయల్ చేసినట్లయితే వారికి పోలీస్ వారు అందుబాటులోకి వచ్చి వారిని రక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, సిఐ చరమందరాజు, ఎస్‌ఐ బండి మోహన్, పాఠశాల చైర్మన్ మారెడ్డి, ప్రిన్సిపాల్ రాజా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు విద్య అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు విద్య అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎస్.సతీష్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నల్లగొండ పట్టణంలోని లైన్స్ క్లబ్ భవన్లో ఏర్పాటుచేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఆర్టిజన్ ఉద్యోగుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులకు అప్సెబి రూల్స్ అమలు చేయాలని 2016 ముందు అన్ని అర్వతలు ఉండి ఆర్టిజన్ గా గుర్తించాలన్నారు.విద్యుత్ సంస్థల్లో ఎక్కడా లేని విధంగా ఒకే సంస్థలో రెండు రూల్స్ అమలు చేసి ఆర్టిజన్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. విద్యుత్ సంస్థలలో వెట్టిచాకిరి విధానాన్ని రద్దు చేసి ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో త్వరలోనే మరో ఉద్యమానికి సిద్ధమవుతామని తేల్చి చెప్పారు.అనంతరం కార్మికులందరి సమక్షంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోకన్వీనర్లు ఎస్. సాయిలు, కోఛైర్మన్ ఎస్. శ్రీధర్ గౌడ్,వైస్ చైర్మన్ చింత ఎల్లయ్య, ట్రెజరర్ ప్రశాంత్,కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్, చైర్మెన్ సికిందర్,జాయింట్ సెక్రటరి బొక్క పందరి రెడ్డి ఆర్గనైజేంగ్ సెక్రటరీ ఎలిమినేటి సంజీవ రెడ్డీ , హాతి రామ్ నాయక్ ఉన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్‌ని ప్రారంభించిన జిల్లా ఎస్‌పి



**ప్రజాపక్షం/నల్లగొండ:** తెలంగాణ పోలీస్ శాఖ క్రీడా పరంపరను మరింత బలోపేతం చేసే దిశగా, యాదాద్రి జోన్, l5 పరిధిలోని పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ 2026 జోనల్ టీం సెలక్షన్స్ గురువారం నల్లగొండ జిల్లా పోలీస్ క్రీడా మైదానంలో జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర ఘనంగా ప్రారంభించారు.ఈ జోనల్ సెలక్షన్స్‌కు నల్లగొండ,సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి,జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది హాజరై తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.ఈ సెలక్షన్స్‌లో భాగంగా దాదాపు 40 రకాల క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించగా 100, 200, 400, 800, 1600 మీటర్ల పరుగులు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల పరుగులు, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్, షటిల్ తదితర క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.యాదాద్రి జోన్5 పరిధిలోని మూడు జిల్లాల నుంచి సుమారు 320 మంది పోలీస్ క్రీడాకారులు ఈ జోనల్ సెలక్షన్స్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీసు వృత్తిలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. యాదాద్రి జోన్ 5 పరిధిలోని పోలీస్ క్రీడాకారులు చూపిన ఉత్సాహం, పోటీ పటిమ ప్రశంసనీయమని పేర్కొంటూ, ఈ జోనల్ సెలక్షన్స్ ద్వారా ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభను కనబర్చి, యాదాద్రి జోన్5కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. .ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పి వినోద్,అడిషనల్ ఎస్‌పి రమేష్,ఏ.ఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు,ఎస్‌బి సిఐ రాము,ఆర్.ఐలు సంతోష్,( శీను, హరిబాబు,నరసింహ,కళ్యాణ్ రాజ్,సురేష్ పాల్గొన్నారు.

## పరిశుభ్రత గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**ప్రజాపక్షం/నల్లగొండ:( కనగల్ )** పరిసరాల పరిశుభ్రతను గూర్చి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని గ్రామ సర్పంచ్ బక్క ఎల్ల మ్మ పేర్కొన్నారు. గురువారం కనగల్లు మండలంలోని దోరేపల్లి,పగిడిమర్రి గ్రామాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో వాలంటీర్స్ పాఠశాలలో గ్రామంలో రోడ్లమీద ఉన్నటువంటి కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడమే కాకుండా మురికి కాలువలో ఉన్న చెత్తా చెదారమును తొలగించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్క ఎల్ల మ్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల పైన అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రతను గూర్చి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ప్రోగ్రాం ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి, అధ్యాపకులు కె నాగరాజు, పంచాయతీ కార్యదర్శి గణేష్ పగిడిమర్రి గ్రామ సర్పంచ్ నాగవల్లి నాగమణి,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ,బక్క రాజశేఖర్ పాల్గొన్నారు.



## యాప్‌లో యూరియా కొనలేక రైతుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లో యూరియా బుక్ చేసుకుని లేక కొనలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు.గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ..సాంకేతిక నైపుణ్యం లేక యూరియాను ఎలా కొనుగోలు చేయాలో తెలియక అయోమయం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే అదునుగా నైపుణ్యం ఉన్నవారు యూరియాను ఏదేచ్ఛగా తరలిస్తున్నారని వాపోయారు. యాప్ లో దొరకని యూరియా షాపులో ఏవిధంగా దొరుకుతుందని ప్రశ్నించారు.రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు ఎలా ఉంటాయని నిలదీశారు. కేసిఆర్ ప్రభుత్వంలో సకాలంలో ఎరువులను అందుబాటులో ఉంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, నాయకులు చెరుకు శ్రీరామ్ గౌడ్, ఎండి యాకూబ్ అలీ, అంబోతు హరిప్రసాద్ నాయక్,వట్టి కోటి శేఖర్, పగడాల రఘు, నల్ల శేఖర్ పాల్గొన్నారు.

## ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని వినతి




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పి పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని నూతన ఎస్‌ఐ విష్ణుకి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వినతి పత్రంను అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్న నేపథ్యంలో గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరారు. ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలన్నారు. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి,నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంఘం నాయకులు రమేష్ చారి, సూరయ్య,మణిల్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలం లోని ముష్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా గ్రామ సర్పం చ్ జక్కల మంజుల మల్లయ్య అధ్యక్షతన గురువారం మొదటి గ్రామసభ జరిపారు.గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జరిగిన ఈ సభలో ప్రజల సమక్షంలో పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య, డ్రైనేజీ , పారిశుద్ధ్య లోపాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూషపాక ఈదయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వార్డు సభ్యులు మంగమ్మ, లక్ష్మమ్మ,విజయేందర్ రెడ్డి, రోజా, అనిత, నాగమణి, శ్రీకాంత్,రాజేష్,గురువేశ్,శ్రీకాంత్,మాజీ ప్రజాప్రతినిధులు విష్ణుమూర్తి,వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# జంతువుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వేసవిలో జంతువుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిజంతు హింస నివారణ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత కారణంగా పశువులు, వీధి కుక్కలు, పక్షులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటాయని అందువల్ల మూగ జంతువులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు.పట్టణాల్లో వీధి జంతువులు, పశువులు దాహంతో ఇబ్బంది పడకుండా నీటి కుండలు ఏర్పాటు చేయాలని, వాటిని నిత్యం నింపే బాధ్యత మున్సిపాలిటీలు, తీసుకోవాలని చెప్పారు.అలాగే పశువుల కోసం చెట్ల నీడలో లేదా తాత్కాలిక షెడ్ల రూపంలో నీడ ఆశ్రయాలు కల్పించాలని వెటర్నరీ అధికారులను ఆదేశించారు. వేసవి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, అవసరమైన మందులు, మొబైల్ వెటర్నరీ సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికులు ముందుకు వచ్చి పశువులకు నీరు, ఆహారం అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు.జంతువులపై హింస, నిర్లక్ష్యం జరుగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జంతు సంక్షేమం మానవీయ విలువలకు ప్రతీక అని పేర్కొంటూ, జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఏఎస్పి రమేష్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్,జెడ్పి సీఈవో బి.శ్రీనివాస రావు,డిటిఓ లావణ్య,మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి, తదితరులు ఉన్నారు.



## శివన్నగూడ రిజర్వాయర్ పనులు అడ్డగింత

**ప్రజాపక్షం/మర్రిగూడ:** తమకు న్యాయం చేయాలంటూ శివన్నగూడ రిజర్వాయర్ పనులను నర్సిరెడ్డిగూడ ముంపు గ్రామస్థులు గురువారం అడ్డుకున్నారు. ఇళ్ల స్థలాలు, ప్రతి ఇంటికి రూ. 5 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగం, ఫిషింగ్ రైట్స్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. అధికారులు జాప్యం చేస్తున్నారని, తమకు న్యాయం జరగకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శ్రీను,వెంకటేష్,రజిత,రాములమ్మ పాల్గొన్నారు.

## 'నో హెల్మెట్ - నో పెట్రోల్'పై అవగాహన

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నో హెల్మెట్ నో పెట్రోల్"పై నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పెట్రోల్ బంకుల వద్ద నార్కట్ పల్లి ఎస్ఐ పందిరి విష్ణు మూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో భాగంగా హెల్మెట్ లేకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని, హెల్మెట్ తీసుకువచ్చిన తర్వాత మాత్రమే పెట్రోల్ ఇవ్వాలని పెట్రోల్ బంకు యజమానులు, సిబ్బందికి స్పష్టంగా సూచించారు. అదేవిధంగా ప్రజలకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే రోడ్డు భద్రతపై తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశానంతరం, గురువారం గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ తనిఖీలో రికార్డులను పరిశీలించి,పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పంచాయతీ కార్యదర్శి నూతన్ కుమార్,ఉప సర్పంచ్ మద్ది రజిత,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, వార్డు సభ్యులు నేతల మౌనిక,కలకొండ అరవింద్,జింకల రమ్య,వాడపల్లి లావణ్య,వెంకటేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకుంటూ... కార్యకర్తలను పలకరిస్తూ..!



**ప్రజాపక్షం/హాలియా:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేడి ప్రారంభం కావడంతో వివిధ పార్టీలు తమ ప్రచార పర్వాన్ని వివిధ రూపాల్లో కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగానే నందికొండ మున్సిపాలిటీలో ఎలాగైనా పాగా వేయాలని ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని పరోక్షంగా ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ ఇన్చార్జ్ నోముల భగత్ నందికొండ మున్సిపాలిటీలో ఆయా వార్డులు తిరుగుతూ కార్యకర్తలను పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటున్నారు. నందికొండ మున్సిపాలిటీ అయిన తర్వాత మొదటిసారి అప్పటి బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. అనంతరం జరిగిన రాజకీయ మార్పులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అవిశ్వాసం ప్రకటించి కాంగ్రెస్ అభ్యర్థిని మున్సిపల్ చైర్ పర్సన్ చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండడంతో ఎలాగైనా నందికొండ మున్సిపాలిటీని దక్కించుకోవాలని పట్టుదలతో ఉన్న ఆ పార్టీ నాయకులు అప్పుడే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సాగర్ లోని పలు ప్రాంతాలు తిరుగుతూ కార్యకర్తలతో ముచ్చటిస్తూ ఇక్కడ నెలకొన్న సమస్యలని తెలుసుకుంటున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ ని గెలిపించేందుకు కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలని సూచిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపు గుర్రాల కోసం నాయకుల గుణగణాలను పరిగణలోకి తీసుకొని సమస్యలపై అవగాహన ఉన్న నాయకులను తమ అభ్యర్థులుగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏదేమైనా రానున్న మున్సిపల్ ఎన్నికలలో నందికొండ మున్సిపాలిటీని తాము కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## యాదయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నాంపల్లి;** మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన బి యస్ పి సీనియర్ నాయకులు ఇరిగి యాదయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది, వారికుటుంబానికి రూ.40వేలు,1,క్వింటా బియ్యం సాయం అందించిన గట్లమల్లెపల్లి గ్రామ ప్రజలు,బహుజన సంఘాల నాయకులు,అన్ని విధాల అండగ ఉంటామని తెలిపారు.కాషిపాక పాండు , ఆకులపల్లి నరేష్ పిల్లల ఉన్నత విద్య విషయమై అన్ని వేళలో అండగా ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇరిగి సుధాకర్,అలిశెటి వెంకటేష్,సంపత్,యాదయ్య, వెంకటయ్య,రోశయ్య పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ పాటించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు గురువారం నాంపల్లి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలి. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని,రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని పోలీసులు సూచించారు.

## సిసి డ్రైనేజీ పనుల పర్యవేక్షణ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో సీసీ డ్రైనేజీ నిర్మా పనులు ఆ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పరిశీలించి, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలనికాంట్రాక్టర్ను ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండపల్లి శ్రీనివాస్,కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం సిఎంఆర్ఎఫ్

**ప్రజాపక్షం/చింతపల్లి :** ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో సహాయపడుతుందని తీదేడు గ్రామ మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన అమనూరి మహేష్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. దీంతో జితేందర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కి సమాచారం ఇవ్వడంతో స్పందించిన ఎమ్మెల్యే వైద్యానికి అయ్యే ఖర్చు రెండులక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎల్ఓసి చెక్కును మహేష్ కుమారుడు మల్లికార్జున్‌కు అందజేయడం జరిగిందని వారు తెలిపారు.



# నకిరేకల్ మున్సిపల్ పాలనకు 103 రోజులే!




**ప్రజాపక్షం / నకిరేకల్:** నకిరేకల్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగింపుకు చేరుకుంటోంది. ప్రస్తుత కౌన్సిల్ గడువు 2026 మే 6 వరకు ఉండగా, ఇంకా కేవలం 103రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. జిల్లాలోని ఇతర పురపాలికల్లో ఎన్నికల సందడి కనిపిస్తున్నప్పటికీ, నకిరేకల్లో బహిరంగ రాజకీయ హడావిడి తక్కువగానే ఉంది. అయితే చైర్మన్ పదవి రిజర్వేషన్ ప్రకటన, అభివృద్ధి పనుల ప్రగతి అంశాలు రాజకీయ చర్చలకు కేంద్రంగా మారాయి.

**పట్టణ వివరాలు :** 2011 జనగణన ప్రకారం నకిరేకల్ పట్టణ జనాభా 29,126. ఇందులో పురుషులు 14,345, )లు 14,781 మంది. 2025 నాటికి జనాభా సుమారు 35,000గా అంచనా వేస్తున్నారు. పట్టణంలో మొత్తం ఓటర్లు 23,936 మంది ఉండగా, పురుష ఓటర్లు 11,633, ) ఓటర్లు 12,303 మంది ఉన్నారు. మున్సిపాలిటీ విస్తీర్ణం 17.10 చదరపు కిలోమీటర్లు కాగా, మొత్తం 9,232 నివాసాలు ఉన్నాయి.

**మున్సిపాలిటీ ఆవిర్భావం :** నకిరేకల్ మున్సిపాలిటీ 2020 డిసెంబర్ 16న ఏర్పాటైంది. 2021 ఏప్రిల్ 30న తొలి మున్సిపాలిటీ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం 2026 మే 6తో ముగియనుంది.

**అభివృద్ధి పనులు :** స్వచ్ఛ భారత్ మిషన్ (U) కింద మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి రూ.24.90 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఈ పనులు డీపీఆర్ తయారీ దశలో ఉన్నాయి.

అమృత్ 2.0 పథకం కింద నకిరేకల్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు సుమారు 45 శాతం పూర్తయ్యాయి. ఇందులో భాగంగా 700, 750, 1000 కిలోలీటర్ల సామర్థ్యంతో మూడు ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంకుల నిర్మాణం కొనసాగుతోంది. అలాగే 5.82 కిలోమీటర్ల గ్రావిటీ మెయిన్స్ పైప్‌లైన్, 36.17 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు జరుగుతున్నాయి. తాగునీటి కనెక్షన్లు లేని ప్రాంతాల్లో 2,400 గృహాలకు కనెక్షన్లు ఇవ్వాలనే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి.

అమృత్ 2.0లో భాగంగా కాలం వారి కుంట వాటర్ బాడీ పునరుద్ధరణకు రూ.2.04 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తై పనులు ప్రారంభ దశలో ఉన్నాయి.

పెండింగ్ పనులు : టీయూఎఫ్ఐడీసీ నిధులతో అన్ని వార్డుల్లో రూ.6.30 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల సీసీ డ్రెయిన్‌ల నిర్మాణం కొనసాగుతోంది. నగరాభివృద్ధి పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు, సీసీ డ్రెయిన్లకు రూ.5 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి. స్మార్ట్ సిటీ మిషన్‌లో నకిరేకల్ మున్సిపాలిటీ భాగస్వామ్యం లేకపోవడంతో ఆ పథకం కింద నిధులు మంజూరు కాలేదు.

**చైర్మన్ రిజర్వేషన్ :** రాబోయే పురపాలిక ఎన్నికల నుంచి నకిరేకల్‌ను మినహాయించినప్పటికీ, ప్రభుత్వం పుర చైర్మన్ పదవికి రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈసారి ఈ పదవి జనరల్ కేటగిరీకి కేటాయించబడింది. 2021లో బీసీ జనరల్‌గా ఉన్న ఈ పదవి జనరల్‌గా మారడంతో అన్ని పార్టీల్లో ఆశావహులు ముందుకు వచ్చారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. వార్డు రిజర్వేషన్లు ఎన్నికల సమయంలో ప్రకటించనున్నారు.

**కీలకమైన మూడు నెలలు :**
మిగిలిన మూడు నెలలు నకిరేకల్ మున్సిపాలిటీకి అత్యంత కీలకం. పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తైతే ప్రజల్లో విశ్వాసం పెరిగే అవకాశం ఉంది. జాప్యం జరిగితే ప్రతిపక్షాలకు అది ప్రధాన రాజకీయ అంశంగా మారనుంది. చైర్మన్ పదవి జనరల్ కావడంతో అన్ని సామాజిక వర్గాల ఓట్లు కీలకంగా మారాయి.నకిరేకల్ మున్సిపాలిటీ ముందు ఉన్న ఈ మూడు నెలలు అభివృద్ధి, ప్రజాభిప్రాయం, రాజకీయ సమీకరణల పరంగా నిర్ణయాత్మకంగా నిలవనున్నాయి. పాలకవర్గం తీసుకునే నిర్ణయాలే రాబోయే పట్టణ రాజకీయ దిశను నిర్దేశించనున్నాయి.